సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం
TELANAGANA సంపుటి 7 సంచిక 218

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది


గురువారం | 12 మార్చి | 2026 | పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA





## ఆకలిని తింటూ పెరిగాడు...

# ఆకలితోనే యుద్ధం చేశాడు

**పేదోడి ఇంటినుంచి ఆకలిని తరిమేయడానికి రాజకీయాల్లోకి వచ్చాడు**






ఉలి దెబ్బ తిన్న మంటల్లోని ఇనుప ముక్క తనపై పడ్డ దెబ్బలతోనే తన రూపాన్ని..భవిష్యత్తునూ తీర్చిదిద్దుకుంటుంది. కొందరు పుట్టుకతో కుబేరులు. ఎక్కువ మంది ఆగర్భ పేదలు. సమస్యలు అందరికీ ఉంటాయి. ఆ సమస్యలకు భయపడే వారు అక్కడే ఆగిపోతారు. సమ స్యతో కొట్లాడి ముందుకు ఉరికే వాళ్లు ఒక్కో మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు. కాకపోతే ఎంత ఎత్తుకు ఎదిగినా తన తొలి అడుగు పడిన కింది మెట్టును మాత్రం మర్చిపోరు. అటు వంటి అరుదైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడే బొట్ల విజయ్ కుమార్. చాలా మంది చిన్నారు ల్లా విజయ్ కుమార్ బాల్యం ఆడుతూ పాడుతూ సాగలేదు.

ప్రపంచం చాలా నేర్పు తుం ది. చుట్టూరా ఉన్న సమాజం ఎవరినైనా రాటు దేలేస్తుంది.



ఆనందం గా సాగలేదు. ఊహ తెలిసినప్పటి నుంచి ఆకలితోనే సావాసం. అది ఎప్పుడూ వెన్నం టే ఉండేది. తినడానికి ఏమీ లేనపుడు ఆ కలినే తిని కాసి ని నీళ్లు తాగి అమృతం తాగినట్లు అజేయంగా నవ్వేసేవాడు. ఎదుగుతోన్న కొద్దీ తనతో పాటు కలిసి నడు స్తోన్న ఆకలిపై పట్టరాని కోపం. పేదల కడుపులు కాల్చేస్తోందని ఒకటే మంట. అందుకే ఆకలితో పోరాటం చేస్తేనే కానీ పేదల కడుపులు చల్లబడవనుకున్నాడు. పేదల ఇళ్లల్లోంచి ఆకలిని తరిమికొడితే దేశమే బంగా రంలా వెలిగిపోతుందని అంటాడు విజయ్ కుమార్. అతను ఆకలిని జయించాడు. ఆకలిని ఓడించి దాన్ని వెక్కిరించి చిరునవ్వు చెదరకుం డా ముందుకు సాగుతూనే వచ్చాడు. కాలగ మనంలో ఆకలి మాయమైంది. అయితే ఆ ప్రస్థానం అంత పూల బాటలా సాగలేదు.



# పేదరికానికి బ్రాండ్ అంబాసిడర్ మా నాన్న

## బండెడు కష్టానికి మారు పేరు మా అమ్మ



బొట్ల విజయ్ కుమార్ ది ఓ సామ్రాజ్యం. అంటే డబ్బున్న రాజ్యం కాదు. ఇంటినిండా..ఒంటినిండా పేదరికం నింపు కున్న సామ్రాజ్యం. నిరుపేద వ్యవసాయ కుటుంబం. 12




మంది సంతానంలో చిట్ట చివరి వాడు విజయ్ కుమార్. ఇంత పెద్ద కుటుంబాన్ని పోషించడానికి అమ్మా నాన్నలు పడ్డ కష్టాన్ని తలచుకుంటే ఇప్పటికీ తన కళ్లల్లో కన్నీటి ఉప్పెన ఎగసి పడుతుంది. వ్యవసాయం చేసుకుంటూనే..





చేస్తూ గంపెడు కుటుంబాన్ని నడుపుకొచ్చేది. పిల్లలను పెంచడం కోసం అమ్మా నాన్నలు యంత్రాల్లానే మారిపోయారు. వాళ్లకంటూ విలాసాలు..ఆశలు లేకుండా పిల్లలే లోకం అన్నట్లు ముందుకు సాగారని విజయ్ కుమార్ గుర్తు చేసుకుంటారు.ఇంట్లో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉందని తెలుసు. అందుకే చదువులో కష్టపడి ఒక్కో అడుగు ముందుకు వేశాడు. చాలీ చాలని తిండితో సరిపెట్టుకుంటూ.. ఆకలిని అదిమి పడుతూ పుస్తకాలను ఔపోసన పడుతూ ఒక్కో తరగతి పాస్ అవుతూ సాగాడు. ఈ క్రమంలోనే దుండిగల్ జెడ్పీ హై స్కూల్ లో 1989-1990 విద్యాసం వత్సరంలో పదో తరగతి పాస్ అయ్యాడు విజయ్ కుమార్.
















బాల్యం అంతా చీకట్లోనే. పదో తరగతి చదువుతోన్న సమయంలోనే కుదరవల్లి రాజారావు అనే మహానుభావుడి దృష్టిలో పడ్డాడు విజయ్ కుమార్. లేత వయసులోనూ విజయ్ కుమార్ లోని అకుంఠిత దీక్ష..పట్టుదల..నిజాయితీ..ఆత్మవిశ్వాసాలను గమనించిన రాజారావు ఈ కుర్రాడికి ఉజ్వల భవిష్యత్తు ఖాయమని అంచనా వేశారు. విజయ్ కుమార్ ను చేరదీసి ఆఫీస్ బాయ్ గా తీసుకున్నారు. ఏ పనిచెప్పినా పాదరసంగా చురుగ్గా చేసుకుపోయేవాడు విజయ్. అందుకే ఆఫీస్ బాయ్ కాస్తా సూపర్ వైజర్ అయిపోయాడు. ప్రమోషన్ వచ్చింది కదా అని కాలర్ ఎగరేయలేదు. బాధ్యత పెరిగిందని తనకి తాను చెప్పుకుని మరింత కష్టపడ్డాడు. దాంతో ఏకంగా లైజెనింగ్ ఆఫీసర్ ను చేశారు














# దేవుడు ఉన్నాడో లేడో నాకు తెలీదు

## నా జీవితంలో నేను చూసిన దేవుడు రాజారావే





రాజారావు. తనజీవితంలో రాజారావు అనే దేవుడు లేకపోతే తన బతుకంతా చీకటిగానే ఉండేదని ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు విజయ్ కుమార్. చేసిన మేలు చిన్నదైనా మర్చిపోకూడదనే విజయ్ కుమార్..రాజారావు తనకు కొత్త జీవితాన్ని ఇచ్చి ఎంతటి సంక్షోభం వచ్చినా ఎదురొడ్డి పోరాడే ధైర్యాన్ని నూరిపోశారని విజయ్ కుమార్ అంటారు. అలా సొంత వ్యాపారం కూడా పెట్టుకుని మొత్తానికి 2014కల్లా ఒక స్థాయికి చేరారు విజయ్ కుమార్.


### ఎంత ఎదిగినా మూలాలు మర్చిపోలేదు

### ఊహ తెలిసింది లగాయితు కాంగ్రెస్ పార్టీనే

ఆర్థికంగా కాస్త నిలదొక్కుకున్నాక తాను నడిచొచ్చిన ముళ్ల బాటను ఏనాడూ మర్చిపోలేదు విజయ్ కుమార్. తాను పడ్డ కష్టాలు ఇంకెవరూ పడకూడదన్నది విజయ్ కుమార్ లక్ష్యం. అందుకోసమే రాజకీయాల్లో అడుగు పెట్టాలని విజయ్ కుమార్ భావించారు. నిజానికి ఆయన బాల్యం నుంచీ కూడా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నట్లే. ఆ పార్టీ సిద్ధాంతాలంటే విపరీతమైన ప్రేమ. గౌరవం. రాజకీయాలపైనా..సమాజంపైనా పూర్తి అవగాహన పెంచుకునే వయసు వచ్చేసరికి విజయ్ కుమార్ చాలా దగ్గరగా గమనించిన రాజకీయ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే. రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేదలకోసం లెక్కకు మించిన సంక్షేమ పథకాలను అమలు చేయడం విజయ్ కుమార్ ను ఆలోచింప చేసింది. కాంగ్రెస్ పట్ల మరింతగా ఆకర్షితులయ్యారు విజయ్ కుమార్. పేదరికాన్ని ఓడిస్తూ ఎదిగిన అనుభవంతో ఎన్నో సామాజిక సేవలు చేస్తూనే ఉన్నారు విజయ్ కుమార్. అణువణువూ మానవత్వంతో నిండిన మనిషాయన. తన ఇంటికి ఎవరైనా సరే ఏ కష్టంతోనైనా వస్తే చాలు తనకు తోచిన సాయం చేసి పంపడాన్ని వ్యాపకంగా పెట్టుకున్నారు. చదువుపై ఆసక్తి ఉండి చదువుకోగల స్థోమత లేని పేదలను చదివించడానికి ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలను చూసిన తర్వాత విస్తృత స్థాయిలో ప్రజాసేవ చేయాలంటే రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని విజయ్ కుమార్ డిసైడ్ అయ్యారు.





# సాటి మనిషి కష్టంలో ఉంటే కరిగిపోతాడు

## వ్యవస్థకు ఎదురెళ్లి అయినా సాయం చేస్తాడు







ఓ సారి ఓ కంపెనీలో రియాక్టర్ పేలి నలుగురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే విజయ్ కుమార్ సంఘటనా స్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆవెంటనే పరిశ్రమ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి బాధితులు ఊహించని మొత్తంలో ఎక్స్ గ్రేషియా తో పాటు ఇతర బెనిఫిట్స్ ఇప్పించారు. బాధిత కుటుంబాల వారు ఇప్పటికీ ఆ సాయాన్ని గుర్తు చేసుకుంటూనే ఉంటారు. అదే విధంగా మరో పరిశ్రమలో రియాక్టర్ పేలింది. ఓ కార్మికుడి శరీరం భుజాల దాకా కాలి పోయింది. కాలిన గాయాలతో ఉన్న బాధితుని దేహాన్ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. అతన్ని చూసి విజయ్ కుమార్ ద్రవించిపోయారు. ఆ సమయంలోనే తనకు సాయం చేయగలరా అని అతను అడిగేసరికి విజయ్ కుమార్ తప్పకుండా చేస్తానని మాట ఇవ్వడమే కాదు అతనికి మంచి వైద్యం ఇప్పించేలా పరిశ్రమ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చాడు. దగ్గరుండి మంచి ట్రీట్ మెంట్ ఇప్పించారు. ఆ తర్వాత మామూలు మనిషి అయిపోయిన ఆ బాధితుడు విజయ్ కుమార్ ఇంటికి వచ్చి మీ సాయాన్ని జీవితంలో మర్చిపోలేను అని అంటే.. నేను చేసిందేమీ లేదు..ఇది మానవత్వం ఉన్న ఎవ్వరైనా చేయాల్సిందే అని చాలా వినయంగా చెప్పారు విజయ్ కుమార్.

### ప్రజలకు కావల్సిన ముఖ్యమైనవి అందించడమే లక్ష్యం

గ్రేటర్ హైదరాబాద్ లో మూడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగనున్నాయి. గతంలో ఒకే కార్పొరేషన్ ఉంటే దాన్ని మూడు కార్పొరేషన్లు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో తాను ప్రాతినిథ్యం వహించే కుత్బుల్లా పూర్ నియోజకవర్గం, దుండిగల్ ప్రాంతం నుండి ఎన్నికల బరిలో దిగాలని విజయ్ కుమార్ భావిస్తున్నారు. ప్రజలకు అన్నింటికన్నా ముఖ్యమైనది ఆరోగ్యం అంటారు విజయ్ కుమార్. ప్రతీ ఒక్కరికీ వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే తన అజెండా అంటున్నారు. అదే విధంగా ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన ఉన్నత విద్య దాకా చదివించడం తన ఆశయంఅని వివరించారు. ఇంటింటికీ రక్షిత తాగు నీరు..చక్కటి రహదారులు..ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవడం తన ఆలోచనలుగా విజయ్ కుమార్ చెబుతున్నారు. తన బాల్యంలో తాను అనుభవించిన కష్టాలు..తాను చూసిన చీకటి ఏ పేదవాడి జీవితంలోనూ లేకుండా చేయడమే తన జీవిత ధ్యేయమంటున్నారు విజయ్ కుమార్.



అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405



